మట్టి పరీక్షలపై అవగాహన అవసరం

కూసుమంచి డివిజన్ ఏడీఏ విజయచంద్ర

అవగాహన కల్పిస్తున్న ఏడీఏ విజయచంద్ర

కూసుమంచి, జూన్ 15: భూసార(మట్టి) పరీక్షలకు సంబంధించి అవగాహన పెంపొందించుకోవాలని కూసుమంచి డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు విజయచంద్ర తెలిపారు, శనివారం 'సాగు-బాగు' ప్రాజెక్టులో భాగంగా రైతులకు మట్టి సేకరణపై అవగాహన కల్పించారు. భూమిలోనుంచి మట్టిని ఏ ప్రాంతంలో సేకరించాలి, ఎంత మోతాదులో సేకరించాలి అనే విషయాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వాణి, ఏఈవోలు ప్రియంక, నిఖిల, గ్రీన్ ఫీల్డ్ సంస్థ ప్రతినిధి యశోద, రైతులు పాల్గొన్నారు.

గిన్నీస్ బుక్ రికార్డులో మిస్ట్ విద్యార్థి

గౌరీశంకర్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

సత్తుపల్లి, జూన్ 15 : పట్టణ శివారులోని కొత్తూరులో గల మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో 2016-19 విద్యాసంవత్సరంలో డిప్లమా త్రిబుల్‌ఈ చదివిన గుమ్మడిదల గౌరీశంకర్ పెన్సిల్ చైన్‌లింక్స్ తయారు చేసి గిన్నీస్‌బుక్ ఆఫ్ వరల్డ్‌రికార్డ్సు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. గౌరీశంకర్ మైక్రోఆర్ట్స్‌పై ఆసక్తి కనబరిచే వాడని, చాక్‌పీస్‌పై ఎవరి చిత్రాలైనా వెంటనే చెక్కేవాడని, జనవరిలో జరిగిన మోస్ట్ చైన్‌లింక్స్ పోటీల్లో పాల్గొని ఈ రికార్డ్ సాధించాడన్నారు. విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్ కలసాని సాంబశివరావు, ఇంజినీరింగ్ డీన్ జాకీర్‌హుస్సేన్, డిప్లమా డీన్ రాంచంద్రరావు, త్రిబుల్‌ఈ హెచ్‌వోడీ రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

యోగా తరగతులు

పెవిలియన్ గ్రౌండ్‌లో యోగా చేస్తున్న దృశ్యం

ఖమ్మం సిటీ, జూన్ 15: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో యోగా తరగతులను వాకర్స్ అసోసియేషన్, పాదం యోగా ఆర్గనైజేషన్ శనివారం నిర్వహించాయి. వీటిని డాక్టర్ సామినేని సీతయ్య ప్రారంభించారు. పాదం యోగా నిపుణులు శీసంధ్య, మమత, శోభారాణి శిక్షణ ఇచ్చారు. నిర్వాహకులు కొండమీద వెంకట్, సుదర్శన్, రాకం శ్యామ్‌బాబు, భాస్కర్, దామోదర్‌రెడ్డి, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఓవర్‌టేక్

రెండు లారీలు ఢీకొని డ్రైవర్ మృతి
మరో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

మృతుడు సుంకే రమేశ్ (ఫైల్)

మృతదేహాన్ని బయటకు తీసుకొస్తున్న పోలీసులు

అశ్వారావుపేట, జూన్ 15: ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొనడంతో ఒక లారీ డ్రైవర్ అక్కడికక్కడు మృతి చెందాడు. మరో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున ఇది జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు నుంచి ఒడిశాకు సిమెంట్ లోడుతో లారీ వెళ్తున్నది. శ్రీరంగాపురం గ్రామం వద్ద ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేస్తున్నది. ఈ ప్రయత్నంలో, ఎదురుగా విశాఖపట్నం నుంచి ఖమ్మం వెళుతున్న మరో లారీని ఢీకొంది. ఈ రెండు లారీలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన లారీ డ్రైవర్ సుంకే రమేష్(40) అక్కడికక్కడే మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా జిల్లా ఆత్మకూర్‌కు చెందిన మరో లారీ డ్రైవర్ భయ్యా మధు, క్యాబిల్‌లో చిక్కుకున్నాడు. అతడి రెండు కాళ్లు, చేతులు విరిగాయి. విషయం తెలిసిన వెంటనే ప్రమాద స్థలానికి సీఐ జితేందర్‌రెడ్డి, ఎస్సై శ్రీరాముల శ్రీను చేరుకున్నారు. లారీ క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్ మధును స్థానికుల సాయంతో బయటకు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. రమేష్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్షతగాత్రుడు మృతి

అశ్వారావుపేట, జూన్ 15: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆస్పత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. కల్లూరు మండలం లోకవరం గ్రామస్తుడు కోలా నరసింహారావు(40) అశ్వారావుపేట మిషన్ భగీరథ యూనిట్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 10న స్వగ్రామం వెళ్లేందుకు హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం వ్యాన్ ఎక్కాడు. నారంవారిగూడెం సమీపంలో రోడ్డు పక్కన ఆగిన లారీని ఈ వ్యాన్ బలంగా ఢీకొంది. అందులో ప్రయాణిస్తున్న కోలా నరసింహారావు, దామాల రాంబాబు, డ్రైవర్ శ్రీను గాయపడ్డాడు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నరసింహారావు శనివారం మృతి చెందాడు. పంచానామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. కేసును ఎస్సై శ్రీరాముల శ్రీను దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌అండ్‌బీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్, జూన్ 15 : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలురోడ్లపై చర్చించి, వానకాలంలో రోడ్లు పాడవకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆర్‌అండ్‌బీ ఈఈ స్నేహలత, దయానంద్, అధికారులు పాల్గొన్నారు.

సత్తుపల్లి, జూన్ 15 : కల్యాణలక్ష్మీ పథకం ద్వారా వివాహమైన కుటుంబాలకు భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వేంసూరు మండలానికి చెందిన 19మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.

సత్తుపల్లి, జూన్ 15 : పట్టణంలోని శ్రీనివాసటాకీస్‌రోడ్డుకు చెందిన టైలర్ గుమ్మడిదల శివ కుమారుడు గౌరీశంకర్ పెన్సిల్‌పై మైక్రోఆర్ట్ చిత్రీకరించి గిన్నీస్‌బుక్ రికార్డు సాధించాడు. పెన్సిల్ నీడిల్‌తో 1025 చైన్‌లింక్స్ తయారు చేసి రికార్డు సాధించాడు. గతంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి 617తో చైన్‌లింక్స్ ఉండగా దానిని గౌరీశంకర్ అధిగమించి రికార్డ్ బ్రేక్ చేశాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు గౌరీశంకర్‌ను శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సత్కరించారు.

పెనుబల్లి, జూన్ 15 : ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి శనివారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్కరికీ అందేలా చూస్తున్నామని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ.37,04,292 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మట్టా దయానంద్, తహసీల్దార్ గంటా ప్రతాప్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బుంగకు నాసిరకం మరమ్మతులు..

ఇబ్బందులు పడుతున్న రైతులు

అధ్వానంగా మారిన రోడ్డు

బోనకల్లు, జూన్ 15: మండలంలోని రాపల్లె గ్రామ సమీపంలో జాలిముడి కాలువ బుంగ మరమ్మతు పనులకు నాసిరకం మట్టి తోలకాలు జరపడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం జాలిముడి కాలువకు గండి పడడంతో కట్ట కోతకు గురైంది. అప్పట్లో అధికారులు స్పందించక పోవడంతో రైతులే స్వయంగా మట్టితో గండిని పూడ్చారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని రైతులు జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. వారం రోజుల క్రితం ఓ కాంట్రాక్టర్ గండి వద్ద బుర్రను వేసి మట్టి పోశారు. గ్రావెల్ పోయకుండా నల్లరేగడి మట్టితో నింపడంతో వర్షానికి చిత్తడిగా మారింది. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు వీలుకానీ పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బుంగపై నాణ్యమైన గ్రావెల్‌తో మరమ్మతు పనులను చేయించాలని రైతులు కోరుతున్నారు.

వ్యవసాయ పనుల్లో రైతన్న బిజీబిజీ

పత్తి విత్తనాలు వేస్తున్న కూలీలు

మధిర, జూన్ 15: రైతాంగం వ్యవసాయ పనుల్లో బిజీబిజీ అయిపోయారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సాగు పనులను ముమ్మరంగా చేపడుతున్నారు. భూమిలో పదును ఉన్నందున అరకలతో పత్తి విత్తేందుకు సిద్ధమయ్యారు. గతంలో కురిసిన వర్షాలకు అక్కడకక్కడ రైతులు పత్తి విత్తనాలు నాటడం వల్ల ఇటీవల కురిసిన వర్షానికి మొలకలు త్వరగా వచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్ఎంపీ కేంద్రాల్లో తనిఖీలు

ఖమ్మం సిటీ, జూన్ 15: జిల్లాలోని ఆర్ఎంపీ కేంద్రాలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బోర్డు బృందం దాడులు చేస్తున్నది. హైదరాబాద్ నుంచి వచ్చిన ఈ బృందం ఖమ్మం ఐఎంఏ ప్రతినిధులతో కలిసి నగరం సహా జిల్లావ్యాప్తంగా పర్యటిస్తున్నది. ఎలాంటి అనుమతులు, అర్హతలు లేకుండా ఆర్ఎంపీలు ఏర్పాటు చేసిన కేంద్రాలను శనివారం తనిఖీ చేసింది. ఇవి మరో రెండు రోజులపాటు కొనసాగుతాయని సమాచారం.

నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసులు

మామిళ్లగూడెం, జూన్ 15: ఓ నిండు ప్రాణాన్ని పోలీసులు కాపాడారు. ఖమ్మం త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాలు.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రాంతానికి చెందిన సముద్రాల అనిల్ దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఆయన భార్య పుట్టింటికి వెళ్లి అక్కడే ఉంటున్నది. దీనిని తట్టుకోలేని అనిల్, ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. ఇదే విషయాన్ని వివరిస్తూ సెల్ఫీ వీడియో తీసి, జమ్మికుంటలో ఉన్న తన తండ్రికి పంపాడు. ఆ తండ్రి వెంటనే అక్కడి పోలీసులకు తెలిపారు. అనిల్ సెల్ ఫోన్ లొకేషన్ ట్రాక్ చేసిన జమ్మికుంట పోలీసులు, ఖమ్మం త్రీ టౌన్ పోలీసులకు సమాచారమిచ్చారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో ఖమ్మం త్రీ టౌన్ పోలీసులు అనిల్ వద్దకు వెళ్లి అతడిని కాపాడారు.

మురుగు కాలువను పరిశీలించిన మేయర్

మురుగు కాలువను పరిశీలిస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం, జూన్ 15: నగరంలోని తొమ్మిది డివిజన్ల నుంచి పారుతున్న మురుగు కాలువను మేయర్ పునుకొల్లు నీరజ శనివారం పరిశీలించారు. ఈ కాలువ మొత్తం సిల్ట్‌తో నిండడంతో మురుగు ఎక్కడికక్కడ నిలిపోతున్నది. ఈ విషయాన్ని మేయర్ దృష్టికి 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తీసుకెళ్లారు. ఆయన విజ్ఞప్తితో ఈ కాలువను, మేయర్ ఆదివారం పరిశీలించారు. ఆమె ఆదేశంతో సిల్ట్ తొలగింపు పనులను సిబ్బంది ఆదివారం చేపట్టారు.

స్వర్ణ పతక విజేతకు అభినందన

పవిత్రాచారిని అభినందిస్తున్న డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి

ఖమ్మం సిటీ, జూన్ 15: ఖేలో ఇండియా సౌత్ జోన్ ఉమెన్స్ లీగ్ ఉషు పోటీలు కర్నాటకలోని బాగల్‌కోట్‌లో ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు జరిగాయి. దాదాపు 500 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. నాన్-దావో ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించిన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియానికి చెందిన పొడకంటి పవిత్రాచారిని జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) టి సునీల్‌రెడ్డి అభినందించి సన్మానించారు.

ఎస్ఆర్‌టీ ఏరియాలో చోరీ

రామవరం, జూన్ 15 : రుద్రంపూర్ ఎస్ఆర్‌టీ ఏరియాలోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఎస్ఆర్‌టీ ఏరియాలోని సామంతుల శ్రీహరి పనిమీద హైదరాబాద్ వెళ్లాడు. శనివారం తిరిగి ఇంటికి రాగా చోరీ జరిగినట్లు గుర్తించాడు. తాళం పగులగొట్టి బీరువాలోని రూ.10,500 నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా హోంగార్డ్‌కు సన్మానం

మామిళ్లగూడెం, జూన్ 15: ఉద్యోగం విరమించిన హోంగార్డ్ బి.సంధ్యారాణిని పోలీస్ కమిషనర్(సీపీ) సునీల్‌దత్ శనివారం పూలమాల, శాలువాతో సన్మానించారు. సీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోంగార్డ్స్ ఆర్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రటరీ నీరజ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గౌతమ్‌కు సన్మానం

మామిళ్లగూడెం, జూన్ 15: బదిలీ అయిన ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్‌ను 'నెల నెలా వెన్నెల' నిర్వాహకుల శనివారం కలెక్టరేట్‌లో సన్మానించారు. డాక్టర్ నాగబత్తిన రవి, అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఎక్స్‌పో ప్రారంభం

మాట్లాడుతున్న రీజినల్ హెడ్ హన్మంతరావు

ఖమ్మం వ్యవసాయం, జూన్ 15: నగరంలోని దోరేపల్లి ఫంక్షన్ హాల్‌లో శనివారం యూనియన్ బ్యాంక్ రిటైల్ ఎక్స్‌పో ప్రారంభమైంది. ప్రముఖ కంపెనీల బిల్డర్లు, కార్ కంపెనీల డీలర్లు, సోలార్ రూఫ్ సంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల బాధ్యులు హాజరయ్యారు. బ్యాంక్ రీజనల్ హెడ్ డిప్యూటీ మేనేజర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ.. తమ ఖాతాదారులకు అన్ని రకాల రుణాలను ఆన్‌లైన్ పద్ధతిలో అందిస్తున్నామన్నారు. ఈ ఎక్స్‌పో రెండు రోజులపాటు కొనసాగుతుందన్నారు. క్రెడాయ్ ఖమ్మం ప్రెసిడెంట్ బండి జయకిషోర్, ఆయా రంగాల ప్రముఖులు బొమ్మా రాజేశ్వరరావు, కె.నవీన్ బాబు, సర్వేష్, సుధాకర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై ఫిర్యాదు

ముదిగొండ, జూన్ 15: మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో నిర్వహిస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. 2011లో గ్రామంలోని యువత స్వచ్ఛందంగా సంపూర్ణ మద్యపాన నిషేదం అమలు చేశారు. ఇటీవల గ్రామంలోని కొందరు అక్రమంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారని, ఈ విషయం గురించి అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. గ్రామస్తులు కిరణ్, నాగేంద్రబాబు, జానీ, విజయ్ ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి, జూన్ 15 : సత్తుపల్లి ఐపీడీఎస్ 33/11 కేవీ. సబ్‌స్టేషన పరిధిలోని కాకర్లపల్లి రోడ్డు ఫీడర్ ట్రీ కటింగ్, మెయింటనెన్స్ నిమిత్తం ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మసీదురోడ్డు, సురేశ్‌సైకిల్‌షాపు రోడ్డు, కాకర్లపల్లి రోడ్డు, శివసాయినగర్, వాయిపుత్రనగర్, హనుమాన్‌నగర్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

20న నేషనల్ డీవార్మింగ్ డే

వేంసూరు, జూన్ 15: ఈ నెల 20న నేషనల్ డీవార్మింగ్‌డే నిర్వహించడం జరుగుతుందని వేంసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇందుప్రియాంక తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేషనల్ డీవార్మింగ్ డేపై మండల అధికారులతో టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నుంచి రక్షించేందుకు ఆల్బెండాజోల్ మాత్రలను దేశవ్యాప్తంగా పిల్లలకు వేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ ఎంఎ.రాజు, ఎంపీవో రంజిత్‌కుమార్, ఏపీఎం శ్రీనివాస్, సీహెచ్‌వో వెంకటనారాయణ, సీసీలు ప్రసాద్, భాస్కర్, షబ్బీర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎంపీపీ, అధికారులు

వేంసూరు, జూన్ 15 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారని, నాణ్యమైన విద్యను వారికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంజనాపురం ఆలయానికి భక్తుల పాదయాత్ర

పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

సత్తుపల్లి, జూన్ 15: వర్షాలు కురవాలి, పాడిపంటలు సమృద్ధిగా పండాలి అంటూ కల్లూరు మండలంలోని పుల్లయ్యబంజరకు చెందిన భక్తులు శనివారం తల్లాడ మండలం అంజనాపురం ఆంజనేయ దేవాలయానికి సుమారు 60 మందికి పైగా భక్తులు పాదయాత్ర చేపట్టారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

పెనుబల్లి, జూన్ 15: లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం.బంజర ఆధ్వర్యంలో శనివారం జనరల్ బాడీ సమావేశాన్ని స్థానిక సప్తపది గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25వ లయనిస్టిక్ సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా శ్రీధరాల సుబ్బారావు, సెక్రటరీగా మిట్టపల్లి శ్రీధర్, ట్రెజరర్‌గా కారుమంచి ఆనంద్‌ను నియమించారు.

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

స్వామివారిని గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

ఎర్రుపాలెం, జూన్ 15: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి వారికి ప్రాతఃకాల అర్చన, సర్వాంగాభిషేకం నిర్వహించి స్వామివారిని ముత్యాల కవచ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, అర్చకులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ

మాట్లాడుతున్న ఎంపీపీ సామినేని హరిప్రసాద్

ముదిగొండ, జూన్ 15: వర్షాకాల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వైద్య, వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలను సభ ముందు ఉంచారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి, డీటీ కరుణాకర్ రెడ్డి, వివిధ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించండి

ఖమ్మం, జూన్ 15: నగరంలోని ఇళ్ల యజమానులు 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలలకు ఇంటి పన్నులను అపరాధ రుసుము లేకుండా సెప్టెంబర్ 30వ తేదీ వరకు చెల్లించవచ్చని అసిస్టెంట్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. పన్నులను బిల్ కలెక్టర్‌కుగానీ, మీ సేవలోగానీ, ఆన్‌లైన్‌లోగానీ, కార్పొరేషన్ కార్యాలయంలోగానీ చెల్లించవచ్చన్నారు.

వెంకటనారాయణకు నివాళి

నివాళి అర్పిస్తున్న జడ్పీ చైర్మన్

మధిర, జూన్ 15: మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చింతల వెంకటనారాయణ ఇటీవల మృతిచెందారు. శనివారం ఆయన చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొగ్గల భాస్కర్ రెడ్డి, నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, చిట్టిబాబు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మల్లావిడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పద్దెయ రవికుమార్**, S/o : సీతారాములు, వయస్సు : 36 సం॥లు, **వృత్తి** : వ్యవసాయము, **నివాసం** : లోక్యతండ గ్రామము, కూసుమంచి మండలము, ఖమ్మం జిల్లా గారికి బుణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెనస్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధీకార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, కూసుమంచి మండల పరిధిలోని, నేలపట్ట రెవిన్యూ గ్రామములోని, లోక్యతండ గ్రామ పంచాయితి పరిధిలోని, లోక్యతండ గ్రామకంఠం నందు గల అసెస్మెంట్ నెం. 326, ఇ.నెం. 4-25, విస్తీర్ణం. 262.93 చ॥గ॥ లేక తత్సమానం 219-84 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న R.C.C. Roof House (Including Toilets) నిర్మాణ వైశాల్యం. 1295.30 చ॥అ॥ మరియు అందుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్స్చర్స్ సహితముగా **డాక్యుమెంట్ నెం. 1641/2024** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితి రోడ్డు, **పడమర :** వడేత్య కృష్ణ గారి ఇల్లు, **ఉత్తరం :** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం :** జర్పుల మల్సూర్ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that **Smt. Kommanaboina Adilaxmi** W/o. Gopala Rao, Aged : 38Years, **OCC:** House wife, **R/o.** H.No. 2-27, Nuthanakal Village, Thallada Mandal, Khammam District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building witha plint area of 258 Sq.feet in the house site to an extent of 492 Sq. yards or 411.37 Sq. in Sy.No.256A/1 bearing H.No.2-33/4, situated at Nuthanakal Village, Thallada madnal, Khamam District, bounded by : **EAST :** House of Bicham, **WEST :** House of Varikollu Narasimha Rao, **NORTH :** House of KOmmanaboina Ramesh, **S